
సాక్షి

అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం । 27 । ఏప్రిల్ । 2024



ఘనంగా క్షీరాభిషేకం

విశాఖ: బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మికి శుక్రవారం క్షీరాభిషేక సేవ ఘనంగా నిర్వహించారు.



ఏప్రిల్‌లోనే మే ఫ్లవర్

సాక్షి,పాడేరు: ఏజెన్సీలో మే నెల రాకముందే మే ఫ్లవర్‌లు కనువిందు చేస్తున్నాయి. కొత్తపల్లి వెళ్లే రోడ్డులో ఆకట్టుకుంటున్నాయి.



కాఫీ పూల గుబాళింపు

సాక్షి,పాడేరు: కాఫీ సాగుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు విరబూశాయి.



పెద్దూరు మార్గంలో అభివృద్ధికి నోచుకోని వంతెన



నిర్మించిన రక్షణగోడ, సిమెంటు రోడ్డు



బండరాళ్లతో డెక్కాపురం దారి



కొండను తొలిచి నిర్మిస్తున్న రహదారి

గీత మారితే రాత మారింది

అనంతగిరిలో రూ. 45 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం



అరకు బీజేపీ అభ్యర్థి కొత్తపల్లి **గీత** ఎంపీగా ఉన్న హయాంలో గిరి**జనాభి**వృద్ధిపై నిర్లక్ష్యం చేశారు. ఐదేళ్ల **పదవీ** కాలంలో ప్రజా ప్రయోజనాలక**న్నా** స్వార్థానికి ప్రాధాన్యమిచ్చారు. **కనీసం** ఆమె దత్తత తీసుకున్న అనంత**గిరి పం**చాయతీ పరిధిలోని 14 గ్రామా**లను** కూడా పట్టించుకోలేదు. ఎంతో **ఆశప**డిన ఆయా గ్రామాల ప్రజలు ని**రాశ** మిగిల్చారు. ఆ తరువాత అధికా**రం**లోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభు**త్వంలో** ఎంపీపీ, సర్పంచ్ పంచాయతీ పరిధిలోని గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించారు. ఎంపీగా ఆమె చేయలేని అభివృద్ధిని వారు చేసి చూపించారు.

- **గిరిజన సమస్యలు పట్టని కొత్తపల్లి గీత**
- **ఎంపీగా ఐదేళ్లలో తీవ్ర నిర్లక్ష్యం**
- **దత్తత పంచాయతీ అనంతగిరికి** మొండి చెయ్యి
- ఇచ్చిన హామీని గాలికొదిలేసిన వైనం
- ఆమెకు పట్టని అభివృద్ధిని చేసి చూపించిన ఎంపీపీ, సర్పంచ్



టీడీపీ హయాంలో అనంతగిరిలో మధ్యలో నిలిచిపోయిన మండల పరిషత్ భవనం



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో పూర్తయిన మండల పరిషత్ భవనం

అనంతగిరి: టీడీపీ ప్రభుత్వ హయాంలో దత్తత పేరుతో పంచాయతీలను అభివృద్ధి చేస్తామంటూ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ముందుకు వచ్చారు. అయితే దత్తత తీసుకుని అభివృద్ధిని మాటల్లో చూపించి వెళ్లిపోయారు. ప్రస్తుత అరకు బీజేపీ అభ్యర్థి కొత్తపల్లి గీత కూడా ఇదే కోవకు చెందినవారు. ఈమె వైఎస్సార్‌సీపీ తరపున ఎంపీగా గెలిచినా టీడీపీకి అనుకూలంగా వ్యవహరించేవారు. అప్పట్లో టీడీపీ మంత్రులు, ఎంపీలు అభివృద్ధి చేస్తామని గ్రామాలను దత్తత తీసుకున్నారు. గీత కూడా అనంతగిరి పంచాయతీని దత్తత తీసుకుంటున్నట్టు వారితో పాటు ప్రకటించారు. ఆమె పట్టించుకోకపోవడంతో ఆతరువాత అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పంచాయతీ పరిధిలోని సమస్యలను పరిష్కరించింది. ప్రతీ గ్రామానికి సంక్షేమం, అభివృద్ధి చేరువ చేయడంతో పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఆనందం నెలకొంది.

వైఎస్సార్‌సీపీ హయాంలో..

మండల పరిషత్ నిధులు వెచ్చించి ఎంపీపీ శెట్టి నీలవేణి చాలా వరకు సమస్యలు పరిష్కరించారు.

- వైఎస్సార్ కాలనీ నుంచి పెద్దూరు వరకు రూ. 15 లక్షలతో డ్రైనేజీ నిర్మించారు.
- మండల కేంద్రంలో శ్మశాన వాటికకు ఎకరా స్థలం కేటాయింపు.సౌకర్యాల కల్పనకు రూ.4 లక్షలతో ఫెన్సింగ్, బోరు, షెల్టర్ నిర్మించారు.

'కొత్తపల్లి'కి పట్టని సమస్యలెన్నో..

- పెద్దూరు గ్రామ సమీపంలోని శారదా గెడ్డపై వంతెన లేకపోవడంతో 14 గ్రామాల గిరిజనులు వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడేవారు.
- లక్ష్మీపురం - డెక్కాపురం రోడ్డు అభివృద్ధికి నోచుకోలేదు.
- పెద్దూరు నుంచి పాతకోట, తలారిపాడు గ్రామాలకు రోడ్డు సమస్య పరిష్కారం కాలేదు.
- మండల కేంద్రంలోని అధికారులు అందుబాటులో ఉండేలా ఉద్యోగులకు నివాస గృహాలు నిర్మిస్తామని ఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదు.
- గిరిజనులు పండించే అటవీ ఉత్పత్తులు నిల్వ చేసేందుకు కోల్డ్ స్టోరేజ్ లేక ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యను గిరిజనులు పలు సందర్భాల్లో ఆమె దృష్టికి తీసుకువెళ్లారు.
- విద్యారంగ సమస్యలపై ఎంపీ దృష్టి సారించలేదు. అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు వసతి గృహం లేక ఇబ్బందులు పడేవారు. వసతి సమస్య ఎదుర్కొనే వారు. ఈ సమస్యలు పరిష్కారం కాలేదు.
- ప్రతి గ్రామంలోని తాగునీటి సమస్య పరిష్కారం చూపుతామని ప్రకటించిన ఎంపీ గీత ఆ తరువాత ఈ విషయాన్ని విస్మరించారు.
- మండల కేంద్ర వాసులు శ్మశాన వాటికకు స్థలం లేకపోవడంతో ఇబ్బందులు పడేవారు.

- అమలగుడ గ్రామానికి రూ. 10 లక్షలతో మట్టి రోడ్డు నిర్మాణం
- రేగం, లక్ష్మీపురం గ్రామాల్లో రూ.5 లక్షలతో తాగునీటి పథకాల ఏర్పాటు
- మొండిజామిగుడ గ్రామానికి రూ.2 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం
- మండల కేంద్రంలో గ్రావిటీ పథకానికి రూ.5 లక్షలతో మరమ్మతులు

సర్పంచ్ సోమేల రూతు చొరవతో..

- పెద్దూరు గ్రామానికి రూ.5 లక్షలతో తాగునీటి పథకం
- మద్దిగరువు 2.50 లక్షలతో బావి నిర్మాణం
- మద్దిగరువు గ్రామంలో రూ.1.8 లక్షలతో ఇంటింటికీ కుళాయి
- నందిగుమ్మి 2.30 లక్షలతో మంచినీటి పథకం
- జామిగుడ గ్రామంలోని రచ్చబండ రూ.46 వేలతో నిర్మాణం
- తాటిగుడ గ్రామంలోని తాగునీటి పథకం చుట్టూ రూ.80వేలతో ప్లాట్‌ఫారం ఏర్పాటు
- రేగం గ్రామంలోని రూ. 1.20 లక్షలతో రచ్చబండ నిర్మాణం

మరెన్నో అభివృద్ధి పనులు

- మండల కేంద్రంలో రూ.42 లక్షల అంచనాతో చేపట్టిన మండల పరిషత్ భవనానికి మండల పరిషత్ రూ.27 లక్షలు, కలెక్టర్ రూ.15 లక్షలు వెచ్చించారు.
- అనంతగిరి పీహెచ్‌సీని రూ.45 లక్షలతో అభివృద్ధి
- లక్ష్మీపురం నుంచి డెక్కాపురం మీదుగా దొనిమోరి వరకు రూ.2.40 కోట్లతో రోడ్డు నిర్మాణం
- నాడు-నేడు పథకంలో అనంతగిరి జూనియర్ కళాశాలలో రూ.60 లక్షలతో సౌకర్యాలు.
- రూ.45 లక్షలతో గ్రామ సచివాలయ భవన నిర్మాణం
- రూ.23 లక్షలతో నిర్మాణంలో రైతు భరోసా కేంద్ర భవనం
- అనంతగిరిలో రూ.2కోట్లతో పోస్ట్ మెట్రిక్ హాస్టల్
- టీడీపీ హయాంలో అసంపూర్తిగా మిగిలిపోయిన పెద్దూరు వంతెన నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయింపు. పనులు పూర్తికావడంతో 14 గ్రామాలకు సౌకర్యం.
- గిరి రైతులకు మేలు జరిగేలా అటవీ ఉత్పత్తులను భద్రపరచుకునేందుకు రూ.15 లక్షలతో కలెక్షన్ సెంటర్
- స్థానిక బాలికల-2 పాఠశాలలో నాబార్డు నిధులు రూ.1.57 కోట్లతో సౌకర్యాలు, భవన నిర్మాణం
- ఐదేళ్లలో డీబీటీ, నాన్ డీబీటీ కింద పంచాయతీ పరిధిలోని 14 గ్రామాల్లో రూ.9.30 కోట్ల మేర లబ్ధి



అనంతగిరిలో రూ.15 లక్షలతో నిర్మించిన అటవీఉత్పత్తుల కలెక్షన్ సెంటర్ భవనం



అనంతగిరి పంచాయతీలో పెద్దూరు గ్రామానికి నిర్మించిన సీసీ రోడ్డు, డ్రైనేజీ



నాడు నేడులో ఆధునిక వైద్య సౌకర్యాలతో అభివృద్ధి చేసిన అనంతగిరి పీహెచ్‌సీ

లోక్‌సభ 8 శాసనసభ 31 తిరస్కరణ

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి శుక్రవారం నామినేషన్ల పరిశీలన ఘట్టం ముగిసింది. అరకు పార్లమెంట్‌కు సంబంధించి 16 నామినేషన్లు ఆమోదం పొందగా ఎనిమిదింటిని తిరస్కరించారు. అసెంబ్లీ స్థానాల విషయానికొస్తే పాడేరు స్థానానికి 26 ఆమోదించగా ఏడింటిని తిరస్కరించారు. అరకు స్థానానికి 25 ఆమోదించగా.. 19, రంపచోడవరం స్థానానికి 12 ఆమోదించగా ఐదింటిని తిరస్కరించినట్టు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు తెలిపారు. మూడు స్థానాలకు మొత్తం 63 ఆమోదించగా, 31 నామినేషన్లను తిరస్కరించారు.



నామినేషన్ల పరిశీలనకు హాజరైన పాడేరు అభ్యర్థులు



నామినేషన్లను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకుడు వివేకానందన్, ఆర్వో

పార్వతీపురం (పార్వతీపురం మన్యం జిల్లా): అరకు పార్లమెంట్ స్థానానికి ఈనెల 18నుంచి 25 వరకు దాఖలైన 32 నామినేషన్లను అరకు పార్లమెంట్ ఎన్నికల అధికారి, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ అభ్యర్థుల సమక్షంలో శుక్రవారం పరిశీలించారు. వీటిలో 16 ఆమోదం పొందగా 8 తిరస్కరణకు గురయ్యాయి. స్వతంత్ర అభ్యర్థులు కె.బాలుదొర, జోరంగి వెంకటరావు, వడితే హేమానాయక్, ఎస్.భవాని, ఉర్లక త్రినాథ్, సీపీఎం (ఎం) కిల్లో సురేంద్ర, వైఎస్సార్‌సీపీ (డమ్మీ) చెట్టి వినయ్, గోండ్వానా, దండకారణ్య పార్టీ బిడ్డిక రామారావు నామినేషన్ల తిరస్కరణకు గురైన వాటిలో ఉన్నాయి.

సాక్షి,పాడేరు: పాడేరు అసెంబ్లీకి సంభందించి దాఖలైన నామినేషన్లలో ఏడింటిని తిరస్కరించారు. 23 మంది అభ్యర్థులు 33 నామినేషన్లను దాఖలు చేశారు. జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకుడు కె.వివేకానందన్, ఆర్వో భావన వశిష్ట అభ్యర్థుల సమక్షంలో వీటిని పరిశీలించారు. ప్రధాన పార్టీలకు చెందిన వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వర రాజు, టీడీపీ, కాంగ్రెస్‌తో సహా ఇతర అభ్యర్థులకు చెందిన 26 నామినేషన్లను ఆమోదించారు. ఏడింటిని తిరస్కరించామని ఆర్వో భావన వశిష్ట తెలిపారు. మిగిలిన 18 మంది అభ్యర్థులకు చెందిన 26 నామినేషన్లు సక్రమంగా ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. ఈనెల 29 మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ల ఉప సంహరణకు గడువు ఉందని ఆమె వెల్లడించారు.

పాడేరు : అరకు అసెంబ్లీ స్థానానికి సంబంధించి శుక్రవారం నిర్వహించిన పరిశీలనలో 25 నామినేషన్లను ఆమోదించగా, 19 తిరస్కరించినట్టు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అభిషేక్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని అభ్యర్థుల సమక్షంలో ఎన్నికల పరిశీలకుడు వివేకానందన్‌తో కలిసి ఆర్వో నిర్వహించారు. మొత్తం 28 మంది అభ్యర్థులు 44 నామినేషన్లు దాఖలు చేసినట్టు ఆయన తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణకు ఈనెల 29 వరకు గడువు ఉందన్నారు. ఇందుకు సంబంధించిన పత్రాలను తమ కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు స్వీకరిస్తామని చెప్పారు. ప్రధాన పార్టీల అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగానే ఉన్నాయన్నారు.

రంపచోడవరం: రంపచోడవరం అసెంబ్లీకి సంబంధించి ఐదుగురు అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించినట్టు రిటర్నింగ్ అధికారి ఎస్. ప్రశాంత్‌కుమార్ తెలిపారు. మొత్తం 17 మంది అభ్యర్థులు 26 నామినేషన్లను దాఖలు చేశారు.స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో వాటిని పరిశీలించారు. నిబంధనల ప్రకారం ఉన్న 12 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమోదించినట్టు ఆర్వో తెలిపారు. ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు కుంజం వీర వెంకట సత్య నారాయణమ్మ, తుర్రం అశోక్ కుమార్ నామినేషన్ పత్రాలు పూర్తిస్థాయిలో సకాలంలో సమర్పించనందున తిరస్కరించడం జరిగిందని రిటర్నింగ్ అధికారి తెలిపారు. వీరిలో ప్రధాన పార్టీల తరపున డమ్మీ అభ్యర్థులైన పూనేం సత్యనారాయణ, మిరియాల లోవలక్ష్మి, బొడ్డపాటి రాఘవ నామినేషన్లను కూడా తిరస్కరించినట్టు ఆర్వో తెలిపారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మి, సీపీఎం, టీడీపీ తదితర అభ్యర్థుల నామినేషన్లు సవ్యంగా ఉన్నట్టు ఆయన పేర్కొన్నారు.





అరకు, రంపచోడవరం అసెంబ్లీ స్థానాల నామినేషన్లను పరిశీలిస్తున్న ఆర్వోలు అభిషేక్, ప్రశాంత్‌కుమార్

న్యూస్‌రీల్

డెంగ్యూ, మలేరియా నివారణకు పటిష్ట చర్యలు

- ఏజెన్సీ డీఎంహెచ్‌వో ప్రకాశం

రంపచోడవరం: డివిజన్‌లో డెంగ్యూ, మలేరియా కేసుల నివారణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్టు ఏజెన్సీ డీఎంహెచ్‌వో జి.ప్రకాశం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు వరకు ఎక్కువగా కేసులు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. జనవరిలో 13, ఫిబ్రవరిలో 56, మార్చిలో 55, ఏప్రిల్‌లో ఇప్పటివరకు 51 కేసులు నమోదయ్యాయన్నారు. ఇవి గతేడాది కంటే పది రెట్లు ఎక్కువగా ఉన్నాయన్నారు. మారేడుమిల్లి, రంపచోడవరం, దేవీపట్నం, వై.రామవరం మండలాల్లో మలేరియా కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయన్నారు. ఈ కారణంగా అదనంగా వైద్య సిబ్బందిని నియమించి సేవలందిస్తున్నట్టు చెప్పారు.

వరుణుడి పలకరింపుతో ఉపశమనం



పాడేరులో సాయంత్రం వేళ కురుస్తున్న వర్షం

సాక్షి,పాడేరు: భానుడి భగభగలకు అల్లాడిన జనం.. సాయంత్రం వరుణుడి పలకరింపుతో ఉపశమనం పొందారు. శుక్రవారం మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రతకు జనం ఇళ్లకు పరిమితమయ్యారు. పాడేరు వారపు సంత వెలవెలబోయింది. సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. వర్షం కురవడంతో వేసవి తాపం నుంచి ఉపశమనం పొందారు.

వారం రోజుల్లో విద్యాకానుక కిట్లు



చింతపల్లి జెడ్పీ పాఠశాలలో స్టోర్ రూమ్‌ను పరిశీలిస్తున్నరాష్ట్ర పరిశీలకుడు అమ్మినాయుడు



గూడెంకొత్తవీధిలో రికార్డులను పరిశీలిస్తున్న పరిశీలకుడు

- పాఠశాలల పునఃప్రారంభం రోజే పంపిణీ
- పథకం రాష్ట్ర పరిశీలకుడు అమ్మినాయుడు

చింతపల్లి రూరల్/గూడెంకొత్తవీధి: పాఠశాలల పునఃప్రారంభం రోజే విద్యార్థులకు విద్యాకానుక కిట్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆ పథకం రాష్ట్ర పరిశీలకుడు అమ్మినాయుడు తెలిపారు. శుక్రవారం ఆయన చింతపల్లి, గూడెం కొత్తవీధి మండలాల్లో పర్యటించారు. విద్యాకానుక కిట్లు పంపిణీ కేంద్రం భవనాలను ఆయన పరిశీలించారు. మరో వారం రోజుల్లో విద్యాకానుక కిట్లు మండల కేంద్రాలకు తరలిస్తామని ఆయన తెలిపారు. వీటిని భద్రపరిచే భవనాల్లో సదుపాయాలను పరిశీలించామని చెప్పారు. సీఎంవో జ్ఞాన ప్రకాష్, ఎంఈవోలు పనసల ప్రసాద్, గెమ్మిలి బోడెం నాయుడు పాల్గొన్నారు.

అడ్డతీగల: విద్యాకానుక కిట్లు పంపిణీకి సంబంధించి రాష్ట్రస్థాయి అధికారుల బృందం శుక్రవారం అడ్డతీగలలో పర్యటించింది. బృందానికి చెందిన జ్ఞాన ప్రకాష్, మహేష్ తదితర అధికారులు కిట్లు నిల్వ చేసే భవనాన్ని, వసతులను పరిశీలించారు. ఎంఈవో శ్రీనివాసరావు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు అండగా జగనన్న పాలన

- రంపచోడవరం అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మి
- ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



వెంకంపాలెంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న రంపచోడవరం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మి

వీఆర్‌పురం: రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందించారని స్థానిక ఎమ్మెల్యే, రంపచోడవరం అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మండలంలోని పెదమట్టపల్లి,చినమట్టపల్లి పంచాయతీ పరిధి గ్రామాల్లో శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ గత టీడీపీ హయాంలో పింఛన్ పొందాలంటే కార్యాలయాలు,జన్మభూమి కమిటీల చుట్టూ రోజులతరబడి తిరిగినా మంజూరు కాని పరిస్థితి ఉండేదన్నారు. ఇప్పుడు వలంటీర్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే అర్హత ఉన్నవారందరికీ వెంటనే మంజూరు అవుతోందన్నారు. వీఆర్‌పురం మండలంలో నాలుగున్నరేళ్లలోసంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లో రూ.130 కోట్ల మేర నగదును ప్రభుత్వం జమ చేసిందన్నారు. మండల వ్యాప్తంగా 3695 మందికి సామాజిక పింఛన్లు అందుతున్నాయన్నారు. 504 మంది గిరిజన రైతులకు 1350 ఎకరాల కొండపోడుకు పట్టాలు ఇచ్చామన్నారు. చినమట్టపల్లి సచివాలయ పరిధిలో 1570 మంది లబ్ధిదారులకు రూ.9.5కోట్లు సంక్షేమానికి కేటాయించినట్టు చెప్పారు.అలాగే పెదమట్టపల్లి సచివాలయ పరిధిలో 1680 మంది లబ్ధిదారులకు రూ.10.70 కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ అయ్యాయన్నారు. రానున్న ఎన్నికల్లో రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు , ఎంపీ అభ్యర్థి గుమ్మా తనుజారాణికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, మాజీ కన్వీనర్ పొడియం గోపాల్, జేసీఎస్ మండల ఇంచార్జ్ బొడ్డు సత్యనారాయణ, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ మాచర్ల గంగులు,వ్యవసాయ శాఖ సలహా మండలి సభ్యుడు ముత్యాల శ్రీనివాస్, ఎస్సీఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు, ఎంపీటీసీ బంధం విజయలక్ష్మి, సర్పంచ్ పిట్టా రామారావు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ప్రాణాలు కాపాడిన పోలీసులకు అభినందనలు

మర్రిపాలెం (విశాఖ): కారునడుపుతూ అపస్మారక స్థితికి చేరుకున్న వ్యక్తిని సకాలంలో స్పందించి కాపాడిన కంచరపాలెం పోలీసులను నగర పోలీస్ కమిషనర్ ఎ.రవిశంకర్ శుక్రవారం అభినందించారు. గురువారం అర్ధరాత్రి మురళీనగర్ వర్మ కాంప్లెక్స్ వద్ద ఓ వ్యక్తి కారులో వెళ్తూ మధ్యలో కారు ఆపేసి అస్వస్థతకు గురి కావడం అటుగా వెళ్తున్న కొందరు గమనించి 112 ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. తక్షణం స్పందించిన కంట్రోల్ రూం సిబ్బంది కంచరపాలెం పోలీసులను అప్రమత్తం చేశారు. కంచరపాలెం ఎస్‌ఐ రవికుమార్, నైట్ బీట్ కానిస్టేబుల్ అప్పలనాయుడు, సంతోష్ తక్షణం ఘటనా స్థలానికి చేరుకున్నారు.

డ్రైవింగ్ సీటులో ఉన్న వ్యక్తిని లేపడానికి ప్రయత్నించారు. అయితే అతను ఎంతకీ లేవకపోవడంతో కారు అద్దం పగులగొట్టి, అతనికి ప్రాథమిక చికిత్స అందించి దగ్గరలో ఉన్న ఆస్పత్రిలో చేర్పించారు. అనంతరం అతని బంధువులకు సమాచారం అందించారు. సకాలంలో స్పందించి వ్యక్తి ప్రాణాలు కాపాడిన ఎస్‌ఐ, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించి ప్రశంసాపత్రాలు అందించారు.



కారులో అపస్మారక స్థితిలో సత్యప్రసాద్

బాలికపై లైంగికదాడి

అగనంపూడి: ఇంటర్మీడియట్ చదువుతున్న బాలికపై లైంగిక దాడికి పాల్పడిన యువకుడిని దువ్వాడ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. వివరాలివీ.. నిర్వాసిత కాలనీకి చెందిన బాలిక(16) నగరంలోని ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. అదే కాలనీకి చెందిన యువకుడు ప్రేమిస్తున్నానంటూ కొద్ది కాలంగా ఆమెతో చనువుగా ఉంటున్నాడు. మాయమాటలు చెప్పి ఆమెను శారీరకంగా లోబర్చుకున్నాడు. ఈ నెల 23న బాలిక అనారోగ్యానికి గురవ్వడంతో ఆమె తల్లి గాజువాకలోని ఆస్పత్రికి తీసుకువెళ్లింది. వైద్య పరీక్షలు నిర్వహించగా బాలిక గర్భవతి అని తేలింది. ఆమెకు అబార్షన్ చేయించేందుకు కేజీహెచ్‌కు తీసుకువెళ్లగా.. అక్కడి వైద్యులు వారిని ప్రశ్నించి దువ్వాడ పోలీసులకు సమాచారం అందించారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో చట్టం కింద యువకుడిపై కేసు నమోదు చేశారు.

విజ్ఞాన ప్రపంచంలో ఏయూకు అత్యున్నత స్థానం

వ్యవస్థాపక దినోత్సవంలో వీసీ ప్రసాదరెడ్డి



కట్టమంచి విగ్రహానికి అంజలి ఘటించిన వీసీ ప్రసాదరెడ్డి, మాజీ వీసీలు

ఏయూ క్యాంపస్: విజ్ఞాన ప్రపంచంలో ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ప్రత్యేక స్థానం ఉందని ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి అన్నారు. శుక్రవారం ఏయూ 99వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పరిపాలనా భవనం వద్దనున్న వ్యవస్థాపక వీసీ కట్టమంచి రామలింగారెడ్డి, మెయిన్ గేట్ వద్ద నున్న ఏయూ చిహ్నానికి పూలమాలలు వేశారు. అనంతరం సెనేట్ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వీసీ మాట్లాడుతూ యువతను నిరంతరం ఉన్నతంగా తీర్చిదిద్దే బాధ్యతను వర్సిటీ సమర్థవంతంగా నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వీసీ ఆచార్య బీల సత్యనారాయణ, మాజీ వీసీ ఆచార్య జి.ఎస్.ఎన్.రాజు, మాజీ వీసీ ఆచార్య వి.బాలమోహన్‌దాస్, పూర్వ విద్యార్థుల సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ కుమార్‌రాజా, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్‌స్టీఫెన్, ప్రిన్సిపాల్లు, డీన్‌లు, ఆచార్యులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

చెట్టు కూలి ఎద్దు మృతి



చెట్టు కింద ఇరుక్కుని మృతి చెందిన ఎద్దు

ముంచంగిపుట్టు: మండలంలోని ఏనుగురాయి పంచాయతీ బొండపుట్టు గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. ఈదురుగాలులకు బొండపుట్టు గ్రామంలో ఎండి ఉన్న చింతచెట్టు నేలకు ఒరిగింది. ఆ సమయంలో చెట్టు కింద ఎద్దు ఉండడంతో అక్కడికక్కడే ఎద్దు మృతి చెందింది. గ్రామస్తులు హుటాహుటినా వచ్చి చెట్టును తొలగించి మృతి చెందిన ఎద్దును బయటకు తీశారు. ఎద్దు సుమారు రూ.25వేల విలువు ఉంటుందని, పశువు మృతితో నష్టపోయానని అధికారులు ఆర్థికంగా ఆదుకోవాలని రైతు రుంజాల సత్తిబాబు కోరారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం



పట్టుబడిన మద్యం సీసాలతో సిబ్బంది

ఎస్.రాయవరం: వమ్మవరంలో అక్రమంగా మద్యం బాటిళ్లు తరలిస్తున్న ఇద్దరిని పోలీసులు పట్టుకున్నారు మద్యం బాటిళ్లు తరలిస్తున్నారన్న సమాచారంతో ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ సభ్యులు పి.వి.ఎల్.ఎన్. గంగాధర్, కె.సూర్యకుమారి, ఎస్.వి.ప్రసాద్‌రావు, బి.నాగకార్తీక్, ఎం.రమణ, శ్రవణ్‌కుమార్ దాడిచేసి పట్టుకున్నారు. నిందితుల నుంచి మొత్తం 28 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని, ఎస్.రాయవరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

జగనన్నతోనే ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు

అరకులోయ టౌన్(డుంబ్రిగుడ): మరిన్ని సంక్షేమ పథకాలు పొందేందుకు రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇచ్చి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం కోరారు. మండలంలో అరకు గ్రామంలో ఆయన శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి సీఎం జగనన్న అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగనన్నతోనే ప్రతి గడపకు సంక్షేమ పథకాలు సకాలంలో అందాయన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే మన్యప్రాంతాభివృద్ధి జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, అరకు ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తన (రేగం మత్స్యలింగం)ను గెలిపించాలని గ్రామస్తులను అభ్యర్థించారు. అనంతరం గ్రామంలో శంకుదేవుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వారపు సంతలో జోరుగా ప్రచారం

మండలంలో అరకు సంతలో శుక్రవారం జెడ్పీటీసీ సభ్యురాలు చటారి జానకమ్మ, ఎంపీపీ బాక ఈశ్వరి , మండల పార్టీ అధ్యక్షులు చిక్కుడు మల్లేశ్వరావుల ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ సీఎం జగనన్న వల్లే గిరిజనుల అభ్యున్నతి సాధ్యమైందన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంను గెలిపించి, జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు. సర్పంచ్‌లు శారధ, సుబ్బారావు, లచ్చు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు హరి, ఎంపీటీసీ సభ్యులు వరహాలమ్మ, పార్టీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు మురళీ మోహన్, మండల కన్వీనర్ గణపతి, నాయకులు కృష్ణారావు, సోంబ్రు, సింహాచలం, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్తులతో అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం, నాయకులు



చెరుకుంపాకలులో ప్రచారం చేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి

గిరిజనుల బతుకుల్లో వెలుగులు నింపిన ఘనత జగనన్నకే సొంతం

చింతపల్లిరూరల్: గిరిజనుల స్థితిగతులను మార్చి వారికి ఆర్థికంగా చేయూతనిచ్చిన ఘనత సీఎం జగనన్నకే సాధ్యమైందని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు ,పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలో చెరుకుంపాకలు, తురుకుంపాడు, మేడూరు గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె ప్రతి ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకే ఓటేసి జగనన్నను మరలా గెలిపించి ముఖ్యమంత్రి చెసుకుందామని పిలుపునిచ్చారు. ఆమె మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలులోకి వచ్చిన తరువాత మాత్రమే గిరిజనుల జీవన స్థితిగతుల్లో మార్పులు వచ్చాయన్నారు. సంక్షేమ పథకాల ద్వారా వారి జీవితాల్లో వెలుగులు వచ్చాయన్నారు. మళ్లీ జగనన్న ముఖ్యమంత్రిగా వస్తేనే ఆదివాసీల బతుకుల్లో మార్పులు వస్తాయన్నారు. అందుకోసమే మనకు మేలు చేసిన జగనన్నను ముఖ్యమంత్రి చేద్దాం అని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి గుమ్మ తనూజారాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజును గెలిపించాలని కోరారు. ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత, మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి, కో–ఆప్షన్ సభ్యుడు నాజర్ వలీ, ఎంపీటీసీ సభ్యులు జయలక్ష్మి, ధారలక్ష్మి, నాయకులు శ్రీరాములు, శంకర్రావు, సత్యనారాయణ, గోపాల్, బాలరాజు, ప్రసాద్‌రావు, రామారావు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సుపరిపాలన సాధ్యం

అడ్డతీగల: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా ప్రజల కోసం పరితపిస్తున్న జగనన్నతోనే సుపరిపాలన సాధ్యం అని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంతబాబు అన్నారు.అడ్డతీగల మండలం బొడ్లంక, గొండోలు, కోనలోవ, పాపంపేట, భీముడుపాకలు తదితర గ్రామాల్లో శుక్రవారం అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మిలకు మద్దతుగాఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే జరుగుతుందన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని కాంక్షించి సంక్షేమ పథకాలను అమలుచేశారన్నారు. దీని వల్ల బడుగు, బలహీన వర్గాలకు ఎంతో మేలు జరిగిందన్నారు.వారి జీవన ప్రమాణాలు పెరిగాయన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా కులాలు,మతాలు,పార్టీలు అనే భేదాలు లేకుండా ఇంటి వద్దకే పాలన తీసుకొచ్చి సంక్షేమ ఫలాలు అందించారన్నారు. నాడు–నేడు పథకం ద్వారా పాఠశాలలు, ఆస్పత్రులను అభివృద్ధి చేశారన్నారు. ఆయా గ్రామ సచివాలయాల పరిధిలో సంక్షేమ పథకాల ద్వారా అందించిన నిధులతో పాటు, గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులకు ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల వివరాలను ఎమ్మెల్సీ అనంతబాబు ప్రజలకు వివరించారు. ఇటువంటి సువర్ణ పాలనను మళ్లీ తెచ్చుకోవడానికి, మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డికి పట్టం కట్టడానికి ఐక్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లను వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ బొడ్డపాటి రాఘవ, వైస్ ఎంపీపీ కరణం వీరవెంకట సత్యనారాయణ, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు కారు రాంబాబు, మండల జేసీఎస్ కన్వీనర్ నక్కా మోహన్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బొడ్లంకలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అనంతబాబు



అరకు వారపు సంతలో ప్రచారం చేస్తున్న నాయకులు

దేవతామూర్తుల విగ్రహాల ఆవిష్కరణ



శ్రీరాజరాజేశ్వరి విగ్రహం

సాక్షి,పాడేరు: పట్టణంలోని ఉమానీలకంఠేశ్వర స్వామి,అయ్యప్ప స్వామి ఆలయాల్లో దేవతామూర్తుల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీరాజరాజేశ్వరి, ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయ ప్రాంగణాల్లో వీటిని నిర్మించారు. ఆలయ ధర్మకర్త కొట్టగుళ్లి సింహాచలంనాయుడు, రమాదేవి దంపతులు, భక్తుల ఆధ్వర్యంలో శ్రీరాజరాజేశ్వరి విగ్రహాన్ని ఆవిష్కరించారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే అయ్యప్పస్వామి ఆలయంలో శ్రీవేంకటేశ్వర స్వామి నిలువెత్తు విగ్రహాన్ని ఆలయ ధర్మకర్త కొట్టగుళ్లి సుబ్బారావు ఆధ్వర్యంలో ఆవిష్కరణ జరిగింది. ఈరెండు ఆలయాల్లో ప్రత్యేక పూజలు అనంతరం మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటుచేశారు.

కొబ్బరిచెట్టు పై నుంచి పడి కూలీ మృతి

కశింకోట: స్థానిక శారదానది అవతల కొబ్బరి చెట్టుపై నుంచి కింద పడి ఒడిశా కూలీ శుక్రవారం మృతి చెందాడు. సీఐ ఎం.వినోద్‌బాబు అందించిన వివరాల ప్రకారం.. మూడు నెలల క్రితం ఇక్కడ ఇటుకల తయారీ బట్టీలో పని చేయడానికి ఒడిశాకు చెందిన గిరిధర్‌సంత (49) వచ్చాడు. ఇక్కడి సంతలో కూరగాయలు కొనుగోలు చేసుకొని తిరిగి ఇటుకల బట్టీకి వెళుతూ మధ్యలో కొబ్బరి కాయల కోసం చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు జారి కింద పడి మృతి చెందాడు. మృతుడి సోదరుడు రఘు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

గురుకులాల్లో ఐదో తరగతికి నేడు ప్రవేశ పరీక్ష

నర్సీపట్నం : ఎంజేపీ బీసీ గురుకులాల్లో ప్రవేశానికి శనివారం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ ఎస్.వెంకటరెడ్డి తెలిపారు. 320 సీట్ల భర్తీకి జిల్లాలో నర్సీపట్నం, అనకాపల్లి, తానం, చోడవరం, లింగరాజుపాలెంలో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు.

వివాహిత అనుమానాస్పద మృతి

- భర్తపై మృతిరాలి సోదరుడు ఫిర్యాదు

బుచ్చెయ్యపేట: మండలంలోని పొట్టిదొరపాలెంలో రామాల పూర్ణ(27) అనే వివాహిత అనుమానాస్పదంగా మృతి చెందింది. గురువారం రాత్రి 10 గంటల సమయంలో గ్రామ శివారు సరుగుడు తోటలో ఆమె శవమై తేలింది. పూర్ణ భర్త సత్తిబాబుపై అనుమానం ఉన్నట్టు మృతురాలి సోదరుడు బోరా రమణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కొత్తకోట సీఐ అప్పలనాయుడు, బుచ్చెయ్యపేట ఎస్ఐ ఈశ్వరరావు తమ సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి, విచారణ చేపట్టారు. వివరాలు ఇలా ఉన్నాయి. సత్తిబాబు,పూర్ణ గత కొద్ది కాలంగా గొడవలు పడి పొట్టిదొరపాలెంలోనే వేర్వేరుగా నివాసం ఉంటున్నారు. వీరికి బాబు, పాప ఉన్నారు. పూర్ణకు వివాహేతర సంబంధం ఉన్నట్టు సత్తిబాబుకు అనుమానం ఉంది. రాత్రి తొమ్మిదిన్నర గంటల ప్రాంతంలో పూర్ణ గ్రామ పొలిమేర వద్ద ఉన్న సరుగుడు తోటలోకి వెళ్లింది. పూర్ణ సరుగుడు తోటలోకి వెళ్లడం గమనించిన సత్తిబాబు ఆమెను వెంబడించాడు. అక్కడ పూర్ణ ఒక్కర్తే ఉండగా, దగ్గరలోనే ద్విచక్ర వాహనం ఉంది. ద్విచక్ర వాహనం ఎవరిదని సత్తిబాబు ప్రశ్నించాడు. అనంతరం భార్యపై అనుమానంతో అక్కడే గొడవకు దిగాడు. ఇద్దరి మధ్య గొడవ జరగగా సత్తిబాబు ఆవేశంతో పూర్ణపై దాడి చేసి, కొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందినట్టు తెలుస్తోంది. పూర్ణ మృతి చెందిన విషయాన్ని ఆమె కుటుంబ సభ్యులకు సత్తిబాబు తెలిపాడు. మృతురాలి సోదరుడు బోరా రమణ ఫిర్యాదు మేరకు పోలీసులు పూర్ణ మృతదేహాన్ని అనకాపల్లి ఏరియా ఆస్పత్రికి తరలించి శుక్రవారం పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీనిపై కొత్తకోట సీఐ అప్పలనాయుడు, ఎస్ఐ ఈశ్వరరావులు విచారణ చేస్తున్నారు. సంఘటన స్థలంలో ఉన్న ద్వి చక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ద్వి చక్ర వాహనం బంగారుమెట్టకు చెందిన యువకుడిదిగా పోలీసులు గుర్తించినట్టు తెలుస్తోంది. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్టు సీఐ,ఎస్ఐలు తెలిపారు.

నేటి నుంచి ఉత్తరాంధ్రలో షర్మిల ప్రచారం

సాక్షి, విశాఖపట్నం : ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఉత్తరాంధ్రలో రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. శనివారం ఉదయం 10 గంటలకు అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో, సాయంత్రం 4 గంటలకు అల్లూరి జిల్లా పాడేరులో, 7 గంటలకు అరకులో బహిరంగ సభల్లో పాల్గొననున్నారు. అరకులోనే రాత్రి బస చేయనున్నారు. 28న ఉదయం అరకు నుంచి బయల్దేరి విశాఖ చేరుకొని ఉత్తర నియోజకవర్గంలో ప్రచార సభలో పాల్గొని సాయంత్రం శ్రీకాకుళం జిల్లాలోని టెక్కలి, పలాసలో బహిరంగ సభల్లో షర్మిల ప్రసంగించనున్నారు.

పిల్లల ఉన్నతిని చూడలేకపోయాం..

- ఎచీవర్స్‌డేకు అనుమతి నిరాకరణపై తల్లిదండ్రుల అసంతృప్తి
- మంచి అవకాశం కోల్పోయామంటూ విద్యార్థుల ఆవేదన

ఏయూక్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో శుక్రవారం నిర్వహించ తలపెట్టిన ఎచీవర్స్‌డేకు అనుమతి నిరాకరణపై తల్లిదండ్రులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తమ పిల్లల జీవితంలో ఒక అపురూపమైన ఘట్టాన్ని చూడలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు తల్లిదండ్రులు ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయానికి వచ్చి అధికారులతో మాట్లాడారు. విద్యకు సంబంధించిన కార్యక్రమంపై పలు పత్రికల్లో వచ్చిన అసత్య కథనాలను సాకుగా చూపుతూ అనుమతి రద్దు చేయడం సమంజసం కాదని వారు అభిప్రాయపడ్డారు. పలువురు విద్యార్థులు సైతం అసంతృప్తి, అసహనం వ్యక్తం చేశారు.

కుటుంబంతో వచ్చాం..



వర్సిటీలో జరిగే కార్యక్రమంలో పాల్గొనడానికి మా కుటుంబంతో కలిసి వచ్చాం. అధికారులు ఎంతో కష్టపడి విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చేలా కృషి చేశారు. వారికి పరీక్షలు అయిపోతున్నాయి, ఉద్యోగాలలో చేరిపోతారు. మళ్లీ ఎచీవర్స్‌డే నిర్వహించడం సాధ్యమయ్యే విషయం కాదు.

– పి.రత్నకుమార్‌స్వామి, పాయకరావుపేట

ఎచీవర్స్‌డే రద్దు బాధేసింది..



గతంలో ఎప్పుడూ తల్లిదండ్రులకు సన్మానం చేసే కార్యక్రమం, అవకాశం రాలేదు. ఎచీవర్స్‌డేలో నా తల్లిదండ్రులను సత్కరించాలని అనుకున్నాను. మంచి కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు ముందు ఎంతో సంతోషంగా ఫీల్ అయ్యాను. చివరి నిమిషంలో అనుమతి నిరాకరించారని తెలిసి బాధేసింది. అధికారులు పూర్తిగా పరిశీలించి నిర్ణయం తీసుకుని ఉండాల్సింది.

– పి.ఆర్.ఎస్.వరప్రసాద్, స్టాటిస్టిక్స్ విభాగ విద్యార్థి

కన్నీటితో వెనుతిరిగారు..



తమ పిల్లల భవిష్యత్తును కళ్లారా చూడాలని ఆశతో ఎంతో దూర ప్రాంతాల నుంచి తల్లిదండ్రులు వచ్చారు. ఎచీవర్స్‌డేకు అనుమతి రద్దు చేశారని తెలిసి కన్నీటితో వెనుతిరిగారు. పక్కనే ఉన్న గీతం వర్సిటీలో ఇటువంటి కార్యక్రమాలు స్వేచ్ఛగా జరుపుకొంటున్నారు. గీతంకు ఒక న్యాయం, ఏయూకు ఒక న్యాయం అన్నవిధంగా ఉంది పరిస్థితి. ఏదో ఒక పత్రికలో రాసినంత మాత్రాన ఇలా అనుమతులను అర్ధంతరంగా రద్దు చేయడం సరి కాదు. విద్యార్థులు, తల్లిదండ్రుల పరిస్థితులను అర్థం చేసుకోవాలి.

– సిహెచ్.ధనరాజ్, విద్యార్థిని తండ్రి

వైఎస్సార్‌సీపీ మండల కార్యవర్గాలు ఇవే

- పాడేరు నియోజకవర్గంలో నియామకం
- ప్రకటించిన పార్టీ కేంద్ర కార్యాలయం



సాక్షి,పాడేరు: ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పాడేరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల వైఎస్సార్‌సీపీ మండల పార్టీ కమిటీల నియామకాలు జరిగాయి. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం రాత్రి కమిటీల వివరాలను విడుదల చేసింది.

పాడేరు మండల అధ్యక్షుడిగా సీదరి రాంబాబు

పాడేరు మండల పార్టీ అధ్యక్షుడిగా సీదరి రాంబాబు, ఉపాధ్యక్షులుగా పసుపుల సత్యనారాయణ, గబ్బాడ రాజారావు, ప్రధాన కార్యదర్శులుగా కూతంగి సూరిబాబు, కురుపా గంగతల్లి, పలాస కోటేశ్వరరావు, కార్యదర్శులుగా వంతాల నరేష్, కుర్రబొయిన సన్నిబాబు, మాదెల ప్రసాద్, గెమ్మెలి అప్పలకొండబాబు, తూపురు గంగరాజు, కోశాధికారిగా కొట్టగుల్లి నాగేంద్రకుమార్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కొర్రా బాలరాజు, సామెలి లక్ష్మణరావు, కొట్టగుళ్లి నానిబాబు, కొర్రా కామేశ్వరరావు, బోయిన చిట్టిబాబు, తమర్బ బాబులునాయుడు, ముదిలి సత్యనారాయణ, గెమ్మెలి ఈశ్వరరావు, కోడా మత్స్యరాజు, గొల్లూరి ఈశ్వరరావు, సీదరి రాజారావు, మినుముల చిరంజీవి పాత్రుడు, అల్లాడ నాగేష్, గెమ్మెలి పున్నాలరావు, సతక కృష్ణారావు నియమితులయ్యారు.

కొయ్యూరు మండల అధ్యక్షుడిగా జల్లి బాబులు

కొయ్యూరు మండల పార్టీ అధ్యక్షుడిగా జల్లిబాబులు, ఉపాధ్యక్షులుగా సద్దా సావిత్రి, గాడి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులుగా కోడా రాజబాబు, పాటి చంద్రశేఖర్, నాతూరు శోభన్నదొర, కార్యదర్శులుగా బంటు నాగేశ్వరరావు, సుర్ల చంద్రరావు, దడాల రమేష్, కొర్రా తిరుపతిరావు, పెట్ల గాంధీ, కోశాధికారిగా బండి సుధాకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సద్దా మల్లేశ్వరి, గుదే గోవింద్, బురుకు కుసుల, అకూరు రాంబాబు, సుర్ల లోవరాజు, కునిశెట్టి మల్లికార్జునరావు, సూరెడ్డి నర్సింగ్‌మూర్తి, యేలూరి రామరాజు, కొప్పు దుర్గా, మెద కృష్ణ, సాంబె గౌరి, రెడ్డి బెన్నయ్య నాయుడు, సంపతి లక్ష్మణరావు, బొందుల అప్పారావు, బల్ల కెంపురత్నం నియమితులయ్యారు.



జీకే వీధి మండల అధ్యక్షుడిగా బొబ్బిలి లక్ష్మణ్

గూడెంకొత్తవీధి మండల పార్టీ అధ్యక్షుడిగా బొబ్బిలి లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా కంకిపాటి రామారావు, జోరంగి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శులుగా తగ్గి కృష్ణారావు, జరంగి ప్రసాదరావు, కంకిపాటి శ్రీరాములు, కార్యదర్శులుగా కొర్రా సుబ్బారావు, వెలూరి సత్యనారాయణ, జర్త బాబూరావు, సాగిన వెంకటరావు, పాంగి కృష్ణారావు, కోశాధికారిగా గెమ్మెలి అప్పలరాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ముువ్వల చినబాబు, నొల్ల వెంకటరావు, గడుతూరి కళావతి, గబులంగి సతీష్, మండి స్రవంతి, లకే గిరిప్రసాద్, గసుముల సావిత్రి, సీదరి మోహనరావు, బొబ్బిలి వెంకటరావు, కిడారి నాగరాజు, కెలేబు శేఖర్‌ను అధిష్టానం నియమించింది.

జి.మాడుగుల మండల అధ్యక్షుడిగా మత్స్యకొండనాయుడు

జి.మాడుగుల మండల పార్టీ అధ్యక్షుడిగా నుర్మాని మత్స్యకొండనాయుడు, ఉపాధ్యక్షులుగా తలారి నీలమ్మ, కొర్రా సోంబాబు, ప్రధాన కార్యదర్శులుగా మనుగురు బాలన్న, కురిడె వలసయ్య, గబ్బాడి పండుదొర, కార్యదర్శులుగా సాగెని చిన్నబాబు ఆచారి, కుమ్మరి చంద్రపాటి, పాంగి రామకృష్ణ, పాంగి శంకరరావు, తరడా బ్రహ్మలింగం, కోశాధికారిగా కొండపల్లి మత్స్యరాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సామెలి శంకరరావు, కొర్రా అప్పారావు, సొలబం మత్స్యకొండబాబు, మఠ్రి రమారాయ్, కొరాబు కొండబాబు, సుర్మాని శ్రీనివాసనాయుడు, కుంతూరు సింహాచలం, జర్త లింగయ్య, ఉల్లి కామేశ్వరరావు, వంజరి అప్పలనాయుడు, గెమ్మెలి లక్ష్మినాయుడు, వంతాల రమణ, బుటారి భగవాన్, వంజరి పోతురాజునాయుడును నియమించారు.

చింతపల్లి మండల అధ్యక్షుడిగా మోరి రవి

చింతపల్లి మండల పార్టీ అధ్యక్షుడిగా మోరి రవి, ఉపాధ్యక్షులుగా పాటుకూరి బెన్నస్వామి, వనగల బెన్నిబాబు, బొండ సింహాచలం, రావులు నూకరాజు, కిల్లో సదాశివ, కార్యదర్శులుగా కావెర్ల రామారావు, జల్లి రవి, గబులంగి మోహన్‌రావు, గెమ్మెలి సింహాచలం, కొర్రా బాలరాజు, కోశాధికారిగా కొర్రా రఘునాథ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా వంతాల బాస్కరరావు, సాగిన సంజీవరావు, పోతూరు అప్పన్న, వంతాల మత్స్యరాజు, డిప్పల రాజు, వంతాల రామారావు, కొర్రా సింహాచలం, బొబ్బిలి చిన్న, వంతాల మంజు, పోతురు బంగారుబాబు, పాంగి చిట్టిబాబు, సీదరి సోమరాజు, కిముడు లక్ష్మణరావు, సుర్ల అప్పారావు(బద్రి), వండలం చిన్నబ్బాయి నియమితులయ్యారు.